ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 01.06.2024 సమయం: 07-05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు చివరి విడత లోక్ సభ ఎన్నికల పోలింగ్ కొద్ది సేపటి క్రితం ప్రారంభమైంది. దేశ వ్యాప్తంగా ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఈ విడతలో 57 నియోజకవర్గాలలో పోలింగ్ జరుగుతోంది.
2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కన్యాకుమారి లోని స్వామి వివేకానంద స్మారక కేంద్రంలో చేపట్టిన 45 గంటల ధ్యానం ఈరోజుతో ముగుస్తోంది.
3. తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లాలో నిన్న సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇద్దరు మరణించారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.
4. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతక విజేత నిశాంత్ దేవ్ 2024 పారిస్ ఒలింపిక్ క్రీడలకు అర్హత సాధించిన తొలి భారతీయుడిగా నిలిచారు.

ఎలక్షన్ సెవెన్త్ ఫెజ్

ఈరోజు చివరి విడత లోక్ సభ ఎన్నికల పోలింగ్ కొద్ది సేపటి క్రితం ప్రారంభమైంది. దేశ వ్యాప్తంగా 7 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఈ దశలో 57 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతోంది. ఉత్తర ప్రదేశ్ లో 13 స్థానాలు, పంజాబ్ లో 13, పశ్చిమ బెంగాల్ లో 9, బీహార్ లో 8, ఒడిషాలో 6, హిమాచల్ ప్రదేశ్ లో 4 స్థానాలు, ఝార్ఖండ్ లో 3, చండీఘడ్ లో ఒక స్థానంలో పోలింగ్ నిర్వహిస్తున్నారు. కాగా ఒడిషా శాసనసభలో మిగిలిన 42 అసెంబ్లీ స్థానాలకు కూడా ఈరోజు పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ ఉదయం 7 గంటలకు ప్రారంభం అయిన పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగుస్తుంది. ఈ దశలో ప్రధాన మంత్రి, బీజేపీ

సీనియర్ నేత నరేంద్ర మోదీ, ఆ పార్టీ ఇతర నాయకులు అనురాగ్ ఠాకూర్, రవిశంకర్ ప్రసాద్, కాంగ్రెస్ నేత మనీష్ తివారీ , విక్రమాదిత్య సింగ్ , ఆర్‌జేడీ నేత మిసా భారతి , తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీల రాజకీయ భవిష్యత్తు ఈరోజు ఈవీఎంలలో నిక్షిప్తం అవుతుంది. ఓటింగ్ స్వేచ్ఛగా, సజావుగా, పారదర్శకంగా జరిగేందుకు విస్తృత ఏర్పాట్లు చేసారు. ఈ విడత ఎన్నికల కోసం 10 లక్షల కు పైగా పోలింగ్ సిబ్బందిని నియమించారు. 10 కోట్ల 60 లక్షల మంది ఓటర్లు అభ్యర్థుల రాజకీయ భవితవ్యాన్ని నిర్దేశిస్తారు. 201 అంతర్జాతీయ సరిహద్దు చెక్ పోస్టులు, 906 అంతరాష్ట్ర చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘా పెట్టారు.

NSD

**EVE CHENNAI-PM VIVEKANANDA**

కన్యాకుమారిలోని స్వామి వివేకానంద స్మారక కేంద్రంలో బీజేపీ సీనియర్ నేత , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత రెండు రోజుల నుంచి ధ్యానం చేస్తున్నారు. నరేంద్రమోదీ మొన్న ధ్యానం ప్రారంభించారు. నిన్న ఉదయం ఆయన సూర్య భగవానుడికి పూజలు చేశారు. నరేంద్రమోదీ ఈరోజు తన ధ్యానాన్ని ముగించి , సమీపంలో ఉన్న తిరువ ళ్లువర్ విగ్రహాన్ని సందర్శించి నమస్కరిస్తారు. తర్వాత తిరువనంతపురం వెళ్లి అక్కడి నుంచి తిరిగి ఢిల్లీకి చేరుకుంటారు.

NSD

**PM-NADDA-GDP DATA**

2023-24కు సంబంధించిన త్రైమాసిక స్థూల దేశీయోత్పత్తి జిడిపి వృద్ధి గణాంకాలు భారత ఆర్థిక వ్యవస్థలో బలమైన ఉత్తేజాన్ని నింపాయని, ఇది మరింత వేగవంతం కావడానికి సిద్ధంగా ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2023-24 సంవత్సరానికి 8.2 శాతం వృద్ధిరేటుతో మన దేశం ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోందని సామాజిక మాధ్యమ పోస్ట్‌లో నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కాగా, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా కూడా నాలుగవ విడత త్రైమాసిక జిడిపి వృద్ధి ని ప్రశంసించారు. ప్రధానమంత్రి నరేంద్ర మో దీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో , భారతదేశ ఆర్థిక వ్యవస్థ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 8.2 శాతం వృద్ధి రేటు సాధించిందని అభినందించారు.

NSD

## NADDA-CONGRESS

ఎగ్జిట్ పోల్స్‌చర్చల్లో పాల్గొనకూడదనే కాంగ్రెస్ నిర్ణయం ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలలో తాము ఓడిపోయినట్లు ఆ పార్టీ ఒప్పుకున్నట్లేనని భావించాలని బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. ఎన్నికల్లో గెలుపొందడంపై దృష్టి పెట్టకుండా, దారుణమైన డిమాండ్లతో ఎన్నికల ప్రక్రియను ఛిన్నాభిన్నం చేసేందుకు కాంగ్రెస్ సుప్రీంకోర్టును తరచూ ఆశ్రయించిందని నడ్డా విమర్శించారు.

NSD

**తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు**

తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. రేపు ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గన్-పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి పూల మాలలు సమర్పించి నివాళులు అర్పిస్తారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే కార్యక్రమాలలో రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు , పలువురు ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు. రేపు సాయంత్రం ట్యాంక్ బండ్ పై ... బాణ సంచా ...... లేజర్ షో , ఫుడ్, గేమింగ్ స్టాళ్ళతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరవుతారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన సాంస్కృతిక కళా బృందాలచే కార్నివాల్ ప్రదర్శనలు నిర్వహిస్తారు. ప్రధాన స్టేజీపై శాస్త్రీయ , జానపద, దక్కనీ సాంస్కృతిక కార్యక్రమాలు. 'జయ జయహే తెలంగాణ ' గీతంతో, జాతీయ జెండాలతో మార్చ్-ఫాస్ట్ నిర్వహిస్తారు. ట్యాంక్ బండ్ పై దాదాపు 80 స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్లలో రాష్ట్రంలోని హస్త కళలలు , స్వయం సహాయక బృందాల వస్తువులు , చేనేత ఉత్పత్తుల అమ్మకాలు ఉంటాయి.

DESK

## US PREZ-GAZA CONFLICT

గాజాలో ఘర్షణను అంతం చేయడానికి ఇజ్రాయెల్ కొత్తగా చేసిన ప్రతిపాదనకు అంగీకరించాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్రవాద సంస్థ హమాస్ కు విజ్ఞప్తి చేశారు. మూడు భాగాలుగా ఉన్న ఈ ప్రతిపాదన ఆరు వారాల కాల్పుల విరమణతో ప్రారంభమవుతుంది. ఇందులో భాగంగా జనసాంద్రత ఉన్న గాజా ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ బలగాలు వెనక్కి వెళతాయి. మానవతా సహాయం పెరుగుతుంది. పాలస్థీనా ఆధీనంలో ఉన్న ఇజ్రాయెల్ బందీల విడుదలకు ప్రతిగా పాలస్తీనా ఖైదీలు విడుదలవుతారు. ఈ ఒప్పందం ద్వారా శాశ్వత కాల్పుల విరమణ జరుగుతుంది. గాజాకు భారీ పునర్ నిర్మాణ ప్రణాళిక అందుతుంది. మారణ హోమాన్ని అంతం చేసేందుకు ఈ ప్రతిపాదన ఉత్తమమైనదని అమెరికా అధ్యక్షుడు చెప్పారు. కాగా, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమిన్ నెతన్యాహు ఒక ప్రకటన చేస్తు ఇజ్రాయెల్ కు చెందిన బందీలను విడుదల చేసేంత వరకు హమాస్ ఉగ్రవాద సంస్థ అంతమయ్యేంత వరకు యుద్ధం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

NSD

**SOUTH AFRICA-ELECTIONS**

దక్షిణాఫ్రికాలో నిన్న జాతీయ ఎన్నికల ఫలితాలు పాక్షికంగా ప్రకటించగా మొట్టమొదటి సారిగా సంకీర్ణ ప్రభుత్వం దిశగా ఫలితాలు సాగుతున్నాయి. అధికార నేషనల్ కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సాధించలేక పోతోంది. దేశ వ్యాప్తంగా బుధవారం నాడు నిర్వహించిన ఎన్నికల్లో 9 ప్రావిన్స్ లలో 90 శాతానికి పైగా ఓటింగ్ జరగ్గా, ఏఎన్ సి కి కేవలం 41 శాతం ఓట్లు మాత్రమే లభించాయి. డెమొక్రటిక్ అలయెన్స్ కి 21 శాతం, మాజీ అధ్యక్షుడు జాకబ్ జుమా నేతృత్వం వహిస్తున్న ఎంకే పార్టీకి ఇప్పటి వరకు 13 శాతం ఓట్లు లభించాయి. దక్షిణాఫ్రికాలో జాతి వివక్ష పాలన ముగిశాక రమారమి 30 సంవత్సరాల పాటు ఎ ఎన్ సి ఆధిక్యం కొనసాగించింది. 2019 ఎన్నికల్లో ఎ ఎన్ సి కి 57.5 శాతం ఓట్లు లభించాయి.

NSD

**TN-FIRE ACCIDENT**

తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లాలో నిన్న సాయంత్రం జరిగిన ఒక అగ్ని ప్రమాదంలో ఇద్దరు మరణించారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.       తిరవళ్లురు జిల్లాలో ఒక పెయింట్ కంపెనీలో సంభవించిన ఈ ప్రమాదంలో మరో 10 మంది కర్మాగారం లోపల చిక్కుకుని ఉన్నారని తెలుస్తోంది. అగ్నిమాపక దళ శకటాలు రంగంలోకి దిగి మంటలను ఆర్పుతున్నాయి. విద్యుత్ ఘాతం కారణంగా ఈ మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది.
NSD

**IMD HEAT WAVE:**

దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు ఒకటి రెండు డిగ్రీలు తగ్గినప్పటికీ వేడి గాలులు కొనసాగుతున్నాయి. భారత వాతావరణ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ కె. జనమణి నిన్న ఆకాశవాణితో మాట్లాడుతూ.. ఉష్ణోగ్రతల తీవ్రత కొంత తగ్గినప్పటికీ పంజాబ్ హర్యాణ, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, బీహర్ చత్తీస్ గడ్ లలో వేడిగాలలు తీవ్రత కొనసాగుతుందని అన్నారు. కాగా,     ఉత్తరప్రదేశ్‌లోని మిర్జాపూర్‌లో ఎన్నికల విధుల్లో ఉన్న ఆరుగురు హోంగార్డులు నిన్న వడదెబ్బ  కు  మరణించారు. బీహార్‌లో   వడదెబ్బకు మొత్తం 29 మంది మరణించగా, ఒడిశాలో గత రెండు రోజుల్లో 14 మంది మరణించారు.

NSD

## PARIS OLYMPIC GAMES

ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతక విజేత నిశాంత్ దేవ్ 2024 పారిస్ ఒలింపిక్ క్రీడలకు అర్హత సాధించిన తొలి భారతీయుడిగా నిలిచారు. నిన్న బ్యాంకాక్‌లో జరిగిన ప్రపంచ బాక్సింగ్ అర్హత  పురుషుల 71 కేజీల విభాగం క్వార్టర్‌ఫైనల్‌లో నిశాంత్ 5-0    ఆధిక్యంతో  మోల్డోవాకు చెందిన వాసిలే సెబోటరీని ఓడించి పారిస్ ఒలింపిక్ కు అర్హత సాధించారు.

NSD

ఐటి ఎలక్షన్స్

ప్రస్తుత లోక్ సభ ఎన్నికలలో 11 వందల కోట్ల రూపాయల విలువైన నగదు, ఆభరణాలను పట్టుకున్నట్లు ఆదాయ పన్ను శాఖ వెల్లడించింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో పట్టుకున్న 391 కోట్ల రూపాయల తో పోలిస్తే ఇది 182 శాతం ఎక్కువని ఆ శాఖ తెలిపింది.

ఎన్. ఎస్.డి

అస్సాం ఫ్లడ్స్

అస్సాంలోని 9 జిల్లాల్లో వరద పరిస్తితి గడ్డుగా వుంది.  రెమాల్ తుఫాన్ కారణంగా సంభవించిన ఎడతెరిపిలేని వర్షాల కారణంగా నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. రోడ్లు జలమయం అయ్యాయి. కాగా .. ఈ జిల్లాల్లోని 386 గ్రామాలలో రెండు లక్షల మంది ప్రజలు దెబ్బతిన్నారు. 35 వేలమందిని 95 సహాయక శిబిరాలకు తరలించారు. ఈ తీవ్ర వరదలకు ఇప్పటివరకు ఇద్దరు చనిపోయారని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తెలియజేసింది. రైళ్ల రాకపోకలను నిలిపివేసారు. గోపాల్ పర, బోంగై గావ్, సోనిత్  పూర్  , బిశ్వనాథ్ , కరీంగంజ్, ఖచార్, దీమా అసోయి, తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. వరద పీడిత ప్రాంతాలలో సహాయక రక్షక పనులు కొనసాగుతున్నాయి.

ఎన్.ఎస్.డి.

మణిపూర్ ఫ్లాష్ ఫ్లడ్స్

మణిపూర్ లో ఆకస్మిక వరదల వల్ల ఇంపాల్ నగరం తీవ్రంగా దెబ్బతిన్నది. వివిధ ప్రాంతాలలో ఇప్పటివరకు ముగ్గురు చనిపోయారు. ఒకరు గల్లంతయ్యారు. సైన్యం, కేంద్ర బలగాలు సహాయ, రక్షణ పనులు చేపట్టాయి. బాధితులను సహాయ శిబిరాలకు తరలించారు. కాగా.. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి మాట్లాడుతూ.. మణిపూర్ లో ఆకస్మిక వరదల వల్ల లక్షా 88 వేల మంది ముంపుకు గురయ్యారని లోతట్టు ప్రాంతాలు, ఇంపాల్ నగరం ప్రధాన రహదారులు జలమయం అయ్యాయని చెప్పారు. వరద ముంపుకు గురైన

కుటుంబాలకు  ప్రభుత్వం 56 సహాయ శిబిరాలు తెరిచి వారికి అవసరమైన సహాయం అందిస్తోందని మంత్రి చెప్పారు.

ఎన్.ఎస్.డి

**FINAL POLLING:**
The stage is all set for the seventh and final phase of Lok Sabha elections today. A total of 57 Lok Sabha constituencies spread across seven states and one union territory will go to poll in this phase. In this phase, polling will be held in 13 Lok Sabha seats in Uttar Pradesh, 13 seats in Punjab, nine seats in West Bengal, eight seats in Bihar, six seats in Odisha, four seats in Himachal Pradesh, three seats in Jharkhand, and one Parliamentary Constituency in Chandigarh. In this phase, political fate of prominent leaders including Prime Minister and Senior BJP leaders Narendra Modi, Anurag Thakur, Ravi Shankar Prasad, Congress leader Manish Tiwari and Vikramaditya Singh, RJD leader Misa Bharti, and Trinamool Congress leader Abhishek Banerjee will be sealed in the EVMs. Besides, polling for the remaining 42 Assembly Constituencies of the Odisha State Assembly will also take place simultaneously. The voting will begin at 7 AM.

Elaborate arrangements have been made by the Election Commission to ensure smooth and transparent voting in the polling areas.  Election officers have been instructed to implement measures to mitigate the challenges posed by scorching temperatures, safeguarding the health and well-being of voters and poll officials. Over 10 lakh 90 thousand polling officials have been deployed for the conduct of polls. Over 10 crore 60 lakh electors will decide the fate of contestants. A total of 201 international Border check posts and 906 inter-state border check posts are keeping strict vigil on any illicit flow of liquor, drugs, cash and freebies.

**S N DAS::MS                    TSP-I                    31.05.2024**

**PM-NADDA-GDP DATA**

Prime Minister Narendra Modi has said that the Quarter-4 GDP growth data for 2023-24 shows robust momentum in the Indian economy which is poised to further accelerate. In a social media post, Mr. Modi thanked the citizens of the country. He said that 8.2 percent growth for the year 2023-24 exemplifies that India continues to be the fastest growing major economy globally. The Prime Minister said that this is just a trailer of

things to come.

BJP president JP Nadda has also praised the Quarter-4 GDP growth data. In a social media post, Mr. Nadda said that under the visionary leadership of Prime Minister Narendara Modi, India's economy thrives with an impressive 8.2 percent growth rate for the fiscal year 2023-24, the fastest among other major global economies. He added that this remarkable milestone stands as a testament to the success of Prime Minister Modi's transformative policies and the tireless dedication of Indian diligent citizens, who have propelled India to unprecedented levels of progress and prosperity.

**<><>RAHISUDDIEN/2250 HRS**

**S N DAS::MS TSP-I 31.05.2024**

**NADDA-CONGRESS**

BJP President JP Nadda said that Congress's decision to not participate in Exit Polls is an unequivocal confirmation that the Congress has conceded the 2024 Lok Sabha elections. He added that Instead of focusing on winning the election, Congress repeatedly approached the Supreme Court, making outrageous demands, in order to mutilate the well established electoral process.

**<><>RAHISUDDIEN/2245 HRS**

**GAURAV :: LAXMI SSP-I 31.05.2024**

**EVE CHENNAI-PM VIVEKANANDA**

Senior BJP leader and Prime Minister Narendra Modi is on a 45-hour-long meditation at the Swami Vivekananda Rock Memorial in Kanyakumari. Mr Modi began his silent meditation yesterday. This morning, he offered puja to the Sun God. Mr. Modi will complete his meditation tomorrow and then visit the Thiruvalluvar statue located nearby to offer obeisance. He will return to Trivandrum and then proceed to Delhi.

**<>Joy/Chennai/MAIL/2049 hrs.**

**GAURAV :: LAXMI SSP-I 31.05.2024**

**TN-FIRE ACCIDENT**

In Tamil Nadu, two persons died and four others are in critical condition when a fire broke out at a paint company in Tiruvallur district today. At least ten persons are feared to be trapped inside the paint company when the accident occurred in this evening. Fire fighters

immediately rushed to the spot to control the raging fire. The reason for the fire is said to be caused due to a short circuit or power outage.

**<>Joy/Chennai/MAIL/2032 hrs.**

**S N DAS:MS TSP-II 31.05.2024**

**US PREZ-GAZA CONFLICT**

US President Joe Biden has urged Hamas to accept a new Israeli proposal to end the conflict in Gaza. The three-part proposal would begin with a six-week ceasefire in which the Israeli Defense Forces would withdraw from populated areas of Gaza. There would also be a surge of humanitarian aid, as well as an exchange of some hostages for Palestinian prisoners. The deal would eventually lead to a permanent cessation of hostilities and a major reconstruction plan for Gaza. US President said, this is the best way to begin winding down the deadly conflict.

In a statement, Israeli Prime Minister Benjamin Netanyahu insisted that the war would not end until the return of all hostages and the elimination of Hamas military and governmental capabilities. He said the latest plan would allow Israel to maintain these principles.

**<><><>VARIOUS SOURCES/0140 HRS**

**S N DAS:MS TSP-II 31.05.2024**

**SOUTH AFRICA-ELECTIONS**

South Africa was heading for a national coalition government for the first time as partial election results today put the ruling African National Congress (ANC) well short of a majority. With more than 90 percent of votes counted across the country's nine provinces, the ANC had received just 41 percent in Wednesday's election. Democratic Alliance (DA) secured 21 percent votes while former President Jacob Zuma's MK party secured 13 percent votes so far. ANC held a majority for 30 years since the end of apartheid and received 57.5 percent votes in the last national election in 2019.

**<><><>VARIOUS SOURCES/0245 HRS**

**(IMD)**

Many regions, including northwest and central parts of the country, are still reeling under the heatwave condition. Talking exclusively to Akashvani News, India Meteorological Department (IMD) scientist Dr. RK Jenamani said that heatwave to severe heatwave conditions prevailed over many

parts of Rajasthan, Punjab, Haryana, Chandigarh-Delhi, Uttar Pradesh, Bihar, East Madhya Pradesh, Odisha, and Jharkhand. In Uttar Pradesh, six home guards on election duty have died in Mirzapur, due to heat stroke yesterday. Total 29 people have died due to heat stroke in Bihar while 14 people died of suspected heat stroke in Odisha in last 48 hours.

**NISHANT DEV**

The world championships bronze medalist Nishant Dev has become the first Indian male to qualify for the 2024 Paris Olympic Games. Nishant booked the Paris Olympic ticket after defeating Moldova's Vasile Cebotari in a unanimous 5-0 decision in the men's 71 kg category quarterfinal at the World Boxing Qualifiers in Bangkok yesterday.